# ప్రజాశక్తి

బుధవారం 19 జూన్ 2024 8 పేజీలు

తిరుపతి చిత్తూరు




## ఇంటింటికీ 'రేషన్'..! ఏమౌతుందో... 'పరేషాన్'..!

### డోలాయమానంలో 369వాహనాల సిబ్బంది

**'మీ ఇంటి వద్దకే రేషన్ వాహనం వచ్చి.. మీ గుమ్మం వద్దనే రేషన్ నిత్యావసర సరుకులు ఇస్తుంది' అని వైసిపి హయాంలో తీసుకొచ్చిన 'ఇంటింటికి రేషన్' పథకం, కొత్త ప్రభుత్వ హయాంలో ఏమవుతుందో తెలియక సిబ్బంది డోలాయమానంలో ఉన్నారు. తిరుపతి జిల్లావ్యాప్తంగా ఒక్కో వాహనానికి 18వేలు, ఆపరేటర్‌కు 5వేలు గౌరవ వేతనం ఇస్తూ వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మరోవైపు రేషన్ డీలర్లను సైతం దీర్ఘకాలికంగా ఉన్నవారిని పక్కన పెట్టి వైసిపి వారికి అవకాశం కల్పించింది. ప్రస్తుతం వీరిలో కొంతమంది స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తుండగా, మరికొంతమంది వేచి చూద్దామనే పద్ధతిలో ఉన్నారు.**

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

తిరుపతి జిల్లావ్యాప్తంగా 1400 రేషన్‌షాపులు ఉన్నాయి. వాటి పరిధిలో 369 వాహనాలను ఏర్పాటు చేశారు. వాహన యజమానికి నెలకు 18వేలు, బియ్యం ఎత్తేందుకు దించేందుకు ఆపరేటర్‌కు 5వేలు గౌరవ వేతనంగా ఇస్తూ వచ్చారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.23వేలను ప్రభుత్వం వెచ్చించింది. రేషన్ పంపిణీ నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభించి 14కల్లా పూర్తి చేయాల్సి ఉంది. ఏదైనా సర్వర్ పనిచేయకపోతే రెండు మూడు రోజులు పెంచేవారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపి ఓడిపోయి ఎన్‌డియే కూటమి అధికారంలోకి వచ్చింది. ప్రస్తుతం గతంలో మాదిరే రేషన్ షాపుల ద్వారానే కార్డుదారులకు రేషన్ పంపిణీ చేస్తారని విస్తృతంగా ప్రచారం జరుగుతుండడంతో వాహన యజమానుల్లో వణుకు మొదలయ్యింది. మరోవైపు కొత్తగా టెండర్ల

తరువాయి.. 2లో

## 24 నుంచీ ఏపీ ఆర్ సెట్-24 ఇంటర్వ్యూలు

### కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాద రాజు వెల్లడి

**ప్రజాశక్తి - క్యాంపస్**

రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పీహెచ్‌డీ ప్రవేశానికి చేపట్టిన ఏపీ ఆర్ సెట్ 2023 -24 ఇంటర్వ్యూలు ఈ నెల 24 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు వెల్లడించారు. 24 నుంచీ 28 వ తేదీ వరకూ ఇంటర్వ్యూలు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని ఎంపిక చేసిన 12 యూనివర్సిటీల్లో ఇంటర్వ్యూల ప్రక్రియ సాగనుంది. పీహెచ్‌డీలో ప్రవేశానికి 10 వేల మంది దరఖాస్తు చేయగా, వీరిలో 4,352 మంది ఉత్తీర్ణత పొంది ఇంటర్వ్యూలకు హాజరు కానున్నారు. ఆయా యూనివర్సిటీల్లోని సంబంధిత డిపార్ట్మెంట్లలో ఇంటర్వ్యూ చేపడతారు.

## ఏపి పిజిఇ సెట్-2024 ఫలితాలు విడుదల

**ప్రజాశక్తి - క్యాంపస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపిపిజిఇసెట్-2024 ఫలితాలు ఎస్వీయూ ఉపకులపతి, సెట్ ఛైర్మన్ ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ 29 నుంచి 31 తేదీ వరకు ఏపిపిజిఇసెట్-2024 మొత్తం 13 సబ్జెక్టులలో పరీక్షలు జరుగాయని అన్నారు. మొత్తం 10,143 మంది విద్యార్థులు అప్లై చేసుకోగా, 8706 మంది పరీక్షకు హాజరయ్యారని, 7874 మంది పాసయ్యారని, 90.44శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫలితాలను వెబిసైట్లో చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య టి. రమాశ్రీ, ఆచార్య దామోదర్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ ఆచార్య పిసి వెంకటేశ్వర్లు ు పాల్గొన్నారు.

## ఏంటీ అవాక్కయ్యారా..!

### పచ్చిమిర్చి కిలో రూ.180 కొనకనే మండుతున్న మిరప 'కొండెక్కిన' కూర'గాయాలు'

**పుత్తూరులో ధరలు ఇలా.. (కిలో)**

| | |
|---|---|
| క్యాలీఫ్లవర్ | రూ. 120 |
| బెండకాయ | రూ. కేజీ100 |
| క్యారెట్ | రూ. 100 |
| ఆలుగడ్డ | రూ. 60 |
| ఉల్లిగడ్డ | రూ. 60 |
| బీన్స్ | రూ. 260 |
| సొరకాయ | రూ. 75 |
| క్యాప్సికమ్ | రూ. 140 |
| క్యాబేజీ | రూ. 90 |
| బీట్ రూట్ | రూ. 250 |
| వెల్లుల్లి కేజీ | రూ. 500 |
| అల్లం | రూ. 250 |

2లో




మొదటిపేజీ తరువాయిలు

## ఏమౌతుందో...'పరేషాన్'..!

పిలిచి, టిడిపి మద్దతుదారులకు వాహనాలను అప్పగిస్తే తమ పరిస్థితి ఏంటోనని వారు మదనపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే తమకు తెలిసిన వారి ద్వారా టిడిపి నేతలను ప్రసన్నం చేసుకుంటున్నారు.

**రేషన్ డీలర్లు స్వచ్ఛందంగా పక్కకు**

టిడిపి అధికారంలోకి రావడంతో చాలామంది రేషన్‌షాపు డీలర్లు స్వచ్ఛందంగా పక్కకు తప్పుకుంటున్నారు. 2019లో వైసిపి అధికారంలోకి రావడంతో సుదీర్ఘకాలంగా రేషన్‌షాపులు నిర్వహిస్తున్న వారిచేత బలవంతంగా రాజీనామాలు చేయించి వైసిపి ద్వితీయశ్రేణి నేతలకు అప్పగించారు. ప్రస్తుతం వారంతా స్వచ్ఛందంగా రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. రేషన్ షాపులకు ఈనెల 20వోపు వచ్చే నెలకు సంబంధించి బియ్యం, కంపదిప్పు, పంచదారకు డీడీలు తీయాల్సి ఉంది. ఇప్పటికే సగం షాపుల్లో బియ్యం పంపిణీ పూర్తి కాగా, మిగిలిన వాటిల్లో పంపిణీ చివరి దశలో ఉంది. ఇప్పటికే పంపిణీ పూర్తి చేసిన షాపుల వివరాలను ఇప్పటికే గుర్తించిన టిడిపి నేతలను తదనుగుణంగా చర్యలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. గతంలో తొలగించబడిన డీలర్లు మళ్లీ తెరపైకి వచ్చేందుకు నేతలను కలుస్తున్నారు. త్వరలోనే డీలర్లందరినీ మార్పు చేసే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ప్రజాప్రతినిధుల సిఫార్సులు వచ్చిన వెంటనే కేటాయించిన కొత్త డీలర్ల చేత డీడీలు కట్టించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రైవేట్ హోటళ్లను పరిశీలించిన ఈవో

**ప్రజాశక్తి - తిరుమల**

టిటిడి రెవెన్యూ, పంచాయతీరాజ్, రిసెప్షన్, ఐటి విభాగాలపై టిటిడి ఈవో జె.శ్యామలరావు మంగళవారం సమీక్షించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిషోర్‌లతో కూడిన ఆయాశాఖల అధిపతులు పాల్గొన్నారు. శ్రీవారి మెట్టు కాలిబాట మార్గంలో 1200 మెట్టు వద్ద దివ్యదర్శనం టోకెన్ల స్కానింగ్‌ను పున్ణప్రారంభించాలని ఐటి విభాగానికి సూచించారు. టూరిజం కోటాలో ఎలాంటి దుర్వినియోగం జరగకుండా చూడాలని విజిలెన్స్‌కు ఆదేశించారు. తరచూ వసతి గృహాలు తీసుకుంటున్న దళారుల జాబితా సిద్ధం చేయాలన్నారు. నారాయణగిరి షెడ్డుల వద్ద వైకుంఠం కంపార్టుమెంట్ల మాదిరిగానే ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. తిరుమల స్థానికులకు కేటాయించిన ఇళ్లు, హోటళ్లు, వాణిజ్య దుకాణాలు, వాటి అద్దెలు, డోనర్ కాటేజీలకు సంబంధించి భూముల కేటాయింపు, ముడిసరకుల అనుమతుల గురించి ఈవోకు వివరించారు. యాత్రికుల రద్దీ అధికంగా ఉండి దాదాపు ఐదు కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్న క్యూ లైన్‌లను పర్యవేక్షించడానికి తక్షణమే ఒక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏఈఓ)ను ప్రత్యేకంగా నియమించాలని ఈఓ ఆదేశించారు. అనంతరం ఈవో అధికారులతో కలిసి జనతా క్యాంటీన్లు, హోటళ్లను పరిశీలించి ప్రదర్శించిన ధరలను పరిశీలించారు.

# ఏంటీ అవాక్కయ్యారా..!

**ప్రజాశక్తి-తిరుపతి సిటి, పుత్తూరు టౌన్**

నెల రోజులుగా జిల్లాలో కూరగాయల ధరలకు రెక్కలొచ్చాయేమో మరి రేట్లు కొండెక్కాయి. మార్కెట్లో కూరగాయలు కనిపించడం కష్టంగా ఉంది. ఉన్న కూరగాయల్ని రెండు, మూడింతలు అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు గల్లా పెట్టిని నింపుకుంటుంటే, వినియోగదారుల జేబులకు చిల్లులు తప్పడం లేదు. ఏ కూరగాయ కొన్నా కిలో రూ.80 పైమాటే. ఇక మిరపకాయల పరిస్థితి మరీ దారణం. రేటుతోనే ఘాటెక్కిస్తున్నాయి. కిలో పచ్చిమిర్చి రూ.180 పలుకుతోంది. ఇక ఉల్లి లొల్లి ఎప్పుడూ ఉండేది. రోజురోజుకూ పెరగడమే తప్పా తగ్గేదేలే అనేలా ఉందీ పరిస్థితి.

ఇందిరాప్రియదర్శని మార్కెట్. తిరుపతి కార్పొరేషన్‌తో పాటు చుట్టుపక్కల మండలాలకు సైతం అతిపెద్ద వ్యాపార కేంద్రం. తిరుపతిలోని ఆర్‌సి రోడ్డులో రైతు బజారు, రామచంద్ర పుష్కరిణి వద్ద మినిమార్కెట్, అన్నారావు సర్కిల్ వద్ద చిన్న మార్కెట్ ఉన్నా కూరగాయలకు సంబంధించి 80 శాతం క్రయవిక్రయాలు ఇందిరాప్రియదర్శిణి మార్కెట్‌లోనే జరుగుతాయి. చుట్టుపక్కల గ్రామాల రైతులు తాము పండించిన కూరగాయలను తెచ్చి ఆర్‌సి రోడ్డులోని రైతు బజారులో విక్రయాలు చేస్తుంటారు. ఇందిరాప్రియదర్శిని మార్కెట్లో ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా దిగుమతి చేసుకునే కూరగాయల విక్రయాలు జరుగుతుంటాయి. కానీ గడిచిన 15 రోజులుగా మార్కెట్‌లో పెద్దగా కూరగాయలు అగుపించడమే లేదు. వ్యాపారులు కృతిమ కొరత సృష్టించారా..? లేక నిజంగానే కూరగాయల సరఫరా తగ్గిందా అన్నది అనుమానమే. ఓ పక్క రాష్ట్రంలో ఎన్నికల హాడావిడి తగ్గి, ప్రభుత్వాల మార్పు, అధికారుల సమీక్షలు మొదలయ్యాయి. ఇప్పుడైతే తమను ఎవ్వరు పట్టించుకోరని, ఇదే అదునుగా భావించారేమో వ్యాపారులు. ఉన్నఫలంగా కూరగాయల రేట్లు పెంచేశారు. గడిచిన వారం రోజులగా ప్రతి కూరగాయ ధరను రెట్టింపు చేశారు. నెలరోజుల ముందు రూ.20 ఉన్న కూరగాయలు ప్రస్తుతం రూ.60 పలుకుతున్నాయి. రూ.40 ఉన్నవి ప్రస్తుతం రూ.100 పలుకుతుండడం గమనార్హం. వంకాయ కిలో రూ.60, బీరకాయ 80, ముల్లంగి 60, బీన్స్ 100, క్యారెట్ 60, క్యాబేజి 40, దొండకాయ 60, బెండకాయ 50, ఉల్లిగడ్డ(బంగాళదుంప) 50, క్యాప్సికం 90, బీట్‌రూట్ 60, కాకరకాయ 100, కాలిప్లవర్ ఒకటి 40 నుంచి 60 రూపాయలు. టమోటా కిలో 40 నుంచి 60 రూపాయలు, ఎర్రగడ్డలు (ఉల్లిపాయలు) కిలో రూ.60, కొత్తమీర కట్ట 20, పుదీన 15, ఆకుకూరలు కట్ట 20 నుంచి 30 రూపాయలు. నిమ్మకాయలు వంద రూ.300 నుంచి 400, అల్లం కిలో రూ.400, తెల్లగడ్డలు కిలో 200నుంచి 300 రూపాయలు, ఎండుమిరప కిలో 400 పైమాటే. ఇలా కూరగాయలు ఏది కొనాలన్న వినియోగదారుల జేబులకు చిల్లులు తప్పడం లేదు. ఉన్నఫలంగా రెండు మూడు రెట్లు ధరలు పెరగడంతో వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కూరగాయలు లేకుండా భోజనం చేయలేక తూతు మంత్రంగా కొనుగోలు చేస్తూ కానిచ్చేస్తున్నారు. వ్యాపారుల సిండికేట్‌పై అధికారులు దృష్టి మళ్లించి, కృతిమ కొరతను తొలగించి, విరివిగా కూరగాయలను వినియోగదారులకు అందుబాటులో ఉంచి, ధరలను నియంత్రించాలని పలువురు కొనుగోలు దారులు కోరుతున్నారు.

**కౌసే నయం : ఇంద్రాణమ్మ, లక్ష్మీనగర్, ఎంఆర్‌పల్లి**

పెరిగిన ధరలు చూస్తుంటే కాయకూరల కంటే కౌసే నయం అనిపిస్తోంది. పది మంది ఉన్న పెద్ద కుటుంబంలో కిలోన్నర కూరగాయలు వండితే తప్ప సరిపోదు. దానికి 150 పెట్టేకంటే 10 కోడిగుడ్లు రూ.60 ఇచ్చి తీసుకోవచ్చు. కిలో చేపలు మార్కెట్లో 150 రూపాయలకు దొరుకుతున్నాయి. వాటిని చేసుకుంటే కనీసం కౌస్ తిన్నామనే తృప్తి అన్నా ఉంటుంది. అలా ఉంది కూరగాయల రేట్లు.

**500కు 5 కిలోలూ రావడం లేదు**

**మల్లీశ్వరి, గృహిణి, కొర్లగుంట**

500 రూపాయలు తీసుకుని మార్కెట్‌కు వస్తే కనీసం ఐదు కేజీల కూరగాయలు కూడా కొనలేకపోతున్నాం. పది రోజుల క్రితం 500 తెస్తే వారానికి సరిపడ కూరగాయలను పుష్కలంగా కొనుక్కునేవాళ్లం. ఇపుడు రెండు మూడు రకాల కూరగాయలతో అలా కానిచ్చేస్తున్నాం. ఉన్న కూరగాయలు కూడా నాసిరకంగానే ఉంటున్నాయి.

## అన్న క్యాంటీన్లను పరిశీలించిన కమిషనర్

**ప్రజాశక్తి-తిరుపతి టౌన్**

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో నిర్వహణలో వుండి మూతబడిన అన్న క్యాంటీన్లను మంగళవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ పరిశీలించారు. ముఖ్యంగా తిరుపతి నగరంలో ఎంఆర్ పల్లి పంచాయతీ ఆఫీసు ముందు, ఈఎస్ఐ హాస్పిటల్ ముందర, న్యూ బాలాజీ కాలనీలోను, స్విమ్స్ సర్కిల్ వద్ద గతంలో ఏర్పాటు చేసి, అటు తరువాత ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించిన అన్నా క్యాంటీన్లను కమిషనర్ పరిశీలిస్తూ త్వరలో నూతన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందనే విషయాన్ని అధికారులకు తెలియజేస్తూ వాటి యొక్క స్థితిగతులను పరిశీలించారు. మూడు క్యాంటీన్లు ఖాళీగా వున్నాయని, స్విమ్స్ సర్కిల్ వద్దనున్న ప్రైవేట్ క్యాంటీన్ను త్వరలోనే ఖాళీ చేయించి అన్న క్యాంటీన్ల నిర్వహణకు సిద్ధం చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈ మహేష్, సానిటరీ సూపర్వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**ప్రజాశక్తి - గూడూరు టౌన్**

సౌత్ కోస్ట్ రైల్వే డివిజన్ ఏర్పాటు త్వరగా పూర్తిచేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ జనరల్ సెక్రటరీ శంకర్రావు విజ్ఞప్తి చేశారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని రైల్వే జంక్షన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర రాష్ట్రం చాలా రంగాల్లో వెనుకబడి ఉందని, రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై దష్టి సారించాలని సూచించారు . ఉద్యోగుల నియామకం దేశవ్యాప్తంగా ఒకే విధంగా జరుగుతున్నాయని, ఆ విధానం కాకుండా రాష్ట్రాల వారీగా క్లాస్ ఫోర్ ఉద్యోగాలు స్థానికులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు . కొత్త రైళ్లను మంజూరు చేయాలని, అదేవిధంగా కొత్తగా రైల్వే మార్గాలను నిర్మించాలని, ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను మరింత మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. విజయవాడ కేంద్రంగా ప్రధాన నగరాలకు వందే భారత రైళ్లను నడపాలన్నారు.

## పెనుమూరుకు ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణకు హామీ

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ**

తిరుపతి నుంచి పెనుమూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఆర్ఎంఓ తిమ్మాడి చెంగల్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. మంగళవారం ఆర్ఎంఓను తన కార్యాలయంలో కలసి పర్యాటక, వ్యాపార, విద్యా కేంద్రమైన పెనుమూరుకు సరైన బస్సు సౌకర్యాలు లేవని తెలిపారు. పెనుమూరు చిత్తూరు మార్గంలో పులిగుండు, కలికిరి కొండ, ఎన్టీయార్ జలాశయం ఉన్నాయని చెప్పారు. ఇంటర్ కలిగిన నాలుగు ప్రయివేటు డిగ్రీ కళాశాలలు, ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉందని చెప్పారు. రోజు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వేలాది మంది ప్రయాణీకులు వస్తుంటారని చెప్పారు. అయితే గతంలో ఉన్న పలు బస్సు సర్వీసులను లాక్ డౌన్ సమయంలో రద్దు చేశారని తెలిపారు. తిరుమల నుంచి నెంద్రగుంట, పెనుమూరు మీదుగా వేలూరుకు మూడు బస్సులు, ఆరు సర్వీసులు ఉండేవన్నారు. పుత్తూరు నుంచి పెనుమూరు, పాకాల మీదుగా మదనపల్లి ఉన్న బస్సు సర్వీసు పట్టు పురుగుల పెంపకం దారులకు సౌకర్యంగా ఉండేదని వివరించారు. అలాగే పోలవరం, ఎజ్జుపల్లి, ఎగువ కన్నికాపురం తదితర సర్వీసులు ఉండేవి. చిత్తూరు నుంచి పెనుమూరుకు నైట్ హాల్ట్ సర్వీసులు ఉండేవని చెప్పారు. ప్రస్తుతం ఈ సర్వీసులు అన్ని ఆగి పోయాయని అవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వీలును బట్టి అన్ని సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. తక్షణం తిరుమల నుంచి నెంద్రగుంట, పెనుమూరు మీదుగా చిత్తూరుకు బస్సు సర్వీసులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ఎంఓ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గంగమ్మ ఆలయంలో నెమలి ఈకల అలంకరణ

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

తిరుపతి గ్రామ దేవత శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో మంగళవారం నెమలి ఈకలతో ఆలయ గర్భగుడి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారి విగ్రహం వెనుక భాగాన సుమారు 8 వేల నెమలి ఈకలతో, పుష్పాలతో అలంకరించారు. భక్తులు భారీగా చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. రామచంద్రాపురం మండలం వెంకటరామాపురంకు చెందిన దాతలు ఈ.ఎస్.కవిత, వారి పిల్లలు చరణ్, రూప్ సాయి అలంకరణకు 70వేల రూపాయలు, అమ్మవారికి పట్టుచీర అందజేశారు

## సుగుణమ్మను సత్కరించిన నవ సమాజ సంస్థ

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

తిరుపతిలో ఎన్‌డిఎ కూటమిని విజయవంతం చేసినందుకు నవ భారత్ సేవా సమాజ్ ప్రధాన కార్యదర్శి రహమతుల్లా షరీఫ్, సంస్థ సభ్యులు మంగళవారం తెలుగుదేశం పార్టీ తిరుపతి ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ నివాసంలో ఘనంగా సత్కరించారు. సుగుణమ్మ నవభారత్ సేవా సమాజ్ - ఎన్ ఏ ఎస్ ఎస్ కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేఖ, గణేష్, రిజ్వానా, చందన, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్‌కు రూ.10 లక్షల విరాళం

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

స్విమ్స్ ఆస్పత్రికి జార్ఖండ్ రాష్ట్రం జంషెడ్‌పూర్‌కు చెందిన సరళా ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీవారు పది లక్షల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో సంచాలకులు డాక్టర్ ఆర్‌వి కుమార్‌కు అందజేశారని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. సంబంధిత కంపెనీ తిరుపతి ప్రతినిధి వై.రాఘవేంద్ర మాట్లాడుతూ స్విమ్స్ పేద ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలకు ఈ విరాళాన్ని వెచ్చించాలని సూచించారు.

## కుక్కల బెడద

- వీధుల్లో పరుగులు తీయాల్సిన పరిస్థితి
- చర్యలు తీసుకోని అధికారులు

**ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ:** మండలంలోని 28 పంచాయతీలలో కుక్కల బెడద అధికమైంది. ప్రజలు బయటకు వెళ్లాలంటే భయాందోళనకు గురి కావాల్సి వస్తోంది. రోడ్డు మీద వెళ్లే పిల్లలను, పెద్దలను, వాహన చోదకులను తరుముకుంటూ దారుణంగా కరుస్తున్నాయి. సైకిల్ మీద, బైకుల మీద ప్రయాణం చేస్తున్న వారిని తరిమి మరీ కరుస్తున్నాయి. మేకపిల్లలు, కోళ్లు, గొర్రె పిల్లలు దూడలను కూడా ఇవి వదలట్లేదు.. వీటి వల్ల గ్రామాల ప్రజలు ఏ సమయంలో ఏ ముప్పు ముంచుకొస్తుందో తెలియక భయాందోళనకు గురవుతున్నారు. బయటకు వెళ్లాలంటే చేతిలో కర్ర లేదంటే రాయి తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే మండలంలో చిన్న జంతువులను కూడా మిగల కుండా చేసేస్తాయి. ఇకనైనా మండల స్థాయి అధికారులు, పంచాయతీ సర్పంచులు వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాల్సి వుంది. ముఖ్యంగా ఈ వీధి కుక్కలు బుచ్చి నాయుడు కండ్రిగ పంచాయతీలో కొన్ని వేల సంఖ్యలో రోడ్ల మీద తిరుగుతున్నాయి. విద్యార్థులు ఆడుకునే ఆట స్థలంలో ఎక్కువగా ఉంటున్నాయి. ఉదయాన్నే కొంతమంది ఆట స్థలంలో వాకింగ్ చేయాలన్నా కర్ర లేదా రాయి పట్టు కొని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మేజర్ పంచాయతీలోనే ఇలా ఉంటే మిగతా చిన్న చిన్న పంచాయతీల్లో అధికారుల పనితీరు ఎలా ఉంటుందో గమనించవచ్చు. ఇకనైనా అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

మెడికల్ క్యాంపులో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

## మడిబాకలో మెడికల్ క్యాంపు

**ప్రజాశక్తి- తిరుపతి డెస్క్:** ఏర్పేడు మండలం మడిబాక ఎస్టీ కాలనీలో సర్పంచ్ కె చెంగల్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపానాయుడు పేట సూపర్‌వైజర్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం లలిత, యంయల్‌హెచ్‌పి దివ్య, ఆశ కార్యకర్తలు లక్ష్మీ, సునీత పాల్గొన్నారు.

తెప్పలపై విహరిస్తున్న సుందరరాజ స్వామి

## ఘనంగా పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు

**ప్రజాశక్తి - క్యాంపస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో రెండో రోజు మంగళవారం శ్రీసుందరరాజస్వామి వారు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీ సుందరరాజ స్వామివారి ముఖ మండపంలో స్వామికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో స్వామి వారు మూడు చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీసుందరరాజస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను దర్శనమిచ్చారు. తెప్పోత్సవాల్లో మూడో రోజైన బుధవారం శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పపై విహరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్, సూపరింటెండెంట్ మధు, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, గణేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల 'బడి బాట'

**ప్రజాశక్తి -రామచంద్రాపురం:** అంగనవాడీ కేంద్రాలలో 0-6 వయసుగల పిల్లలను చేర్పించాలని రాయలచెరువు క్లస్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి అన్నారు. మంగళవారం మండలం లోని రాయల చెరువు పేటలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ బాట కార్యక్రమం, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటల పాటలతో కూడిన విద్య, పౌష్టిక ఆహారాన్ని అందిస్తా మన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం పౌష్టికాహార పదార్థాలను అందిస్తామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని అంగన్‌వాడీ బాట పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

# తవ్విన గుంతలను పూడ్చండి: ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గ్యాస్ పైప్ లైన్ కోసం పట్టణంలో ఇష్టం వచ్చినట్లు గుంతలు తీసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పైప్ లైన్ పనులు చేసుకోవాలని పైప్ లైన్ ఏజెన్సీ నిర్వాహకులకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు. గూడూరు పట్టణంలోని అశోక్ నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నివాసంలో నియోజక వర్గంలోని పలు గ్రామాల ప్రజలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలు సమస్యలు ఎమ్మెల్యే కి వివరించారు. ఎమ్మెల్యే గ్యాస్ పైప్ లైన్ ఏజెన్సీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గ్యాస్ పైప్ లైన్ కోసం పట్టణంలో రోడ్లన్నీ ధ్వంసం చేశారని దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు చేసుకోవాలని ఇప్పటి వరకు తవ్విన గుంతలపై రీప్యాచ్ వర్క్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎక్కడైనా ఇబ్బంది కలిగితే అధికారులకు లేదా తమకు తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య పాల్గొన్నారు.

పైపు లైను నిర్వాహకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

# మాజీ సర్పంచ్ ప్రభావతమ్మను కలిసిన ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-నాయుడుపేట:** నాయుడుపేట టిడిపి సీనియర్ నాయకులు, నుడా డైరెక్టర్ గూడూరు రఘునాథరెడ్డి సతీమణి నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మను సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ఆమె భర్త పార్థసారథి మంగళవారం ఉదయం ఆమె ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా తొలిసారి పోటీ చేసి 30 వేల మెజారిటీ ఓట్లతో ఘన విజయం సాధించిన విజయశ్రీ గెలుపు కోసం ఎంతగానో శ్రమించిన గూడూరు ప్రభావతమ్మకు, నాయుడుపేట టిడిపి యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభావతమ్మ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ దంప తులను సత్క రించారు. ఈ కార్య క్రమంలో తెలుగు యువ త జిల్లా ఉపాధ్య క్షులు అవ ధానం సుధీర్, తెలు గు యువత నాయకులు చెన్నారెడ్డి సుబ్బారెడ్డి, అందిలి పోలయ్య యాదవ్, గుండు బోయిన సందీప్ యాదవ్, చెరువు గోపాల్, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కాలేషా, షేక్ జాకీర్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ప్రభావతమ్మను కలిసిన ఎమ్మెల్యే విజయశ్రీ దంపతులు

# 'సికిల్ సెల్ అనీమియా' పై అవగాహన

**ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:** కాటూర్ యానాది కాలనీలో 'సికిల్‌సెల్ అనీమియా'పై మంగళవారం అవగాహన కల్పించారు. బుచ్చినాయుడు కండ్రిగ మండల వైద్యాధికారి డాక్టర్ దివాకర్ ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డిఎస్ వెంకటేశులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతలో సికిల్ సెల్ అనిమియా అనేది జీవితకాల వ్యాధి అని సాధారణంగా రక్తంలో ఎర్ర రక్త కణాలు వృత్తాకార బిళ్లల రూపంలో ఉంటుంది. కానీ ఈ సికిల్ సెల్ అనీమియా బాధితులలో ఎర్ర రక్త కణాలు వంకీలు లాగా వికసించే చందమామలు లాగా ఉంటాయన్నారు. ఇవి రక్తంలో సులభంగా కదలవని, శరీర భాగాలకు రక్తప్రసారాన్ని నిరోధిస్తాయని అందువల్ల శరీర భాగాలకు రక్త సరఫరా తగ్గి తద్వారా ఆక్సిజన్ సరఫరా తగ్గి స్ట్రోక్, కంటి సమస్యలు, మెదడు సమస్యలు వంటివి వస్తాయని, దీని వల్ల మూత్రపిండాలు, ప్లీహము, నరాలు, ఇతర అవయవాలు దెబ్బతిని ప్రాణాంతకంగా మారుతుం దన్నారు. గిరిజన ప్రాంతాలలో ఇవి అధికంగా ఉందని తేల డంతో ప్రభుత్వం ఎస్టీ కాలనీలలోని 40 సంవత్సరాల వారందరికీ ఈ టెస్ట్ చేసి వారిలో సికిల్ సెల్ వుంటే జిల్లాకు పంపాలని ఆదేశించారు. బుచ్చినాయుడు కండ్రిగ మండ లంలో 29 ఎస్‌సి కాలనీలలో 5,946 మంది గిరిజనులను ఈ వ్యాధి వున్నట్లు గుర్తించామని వారికి ఈ టెస్ట్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సికిల్ సెల్ అనీమియాపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. గంగాధరనెల్లూరు మండలంలోని కట్టకిందపల్లె దళితవాడకు చెందిన రాజేంద్రన్ కుమారుడు సీమోన్ (26 ) చిత్తూరు - పుత్తూరు మార్గంలోని రామానాయుడు పల్లి వద్ద ద్విచక్రవాహనంలో వస్తుండగా ఎదురెదురుగా వస్తున్న కారు, ద్విచక్రవాహనం ఢీకున్నాయి. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలు కాగా బాధితుడిని చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ శంకర్ తెలిపారు.

భోజనం ప్లేట్లు వితరణ చేసిన దాత రజనీకాంత్

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు వితరణ

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్:** మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దాత రజనీకాంత్ 200 మంది విద్యార్థులకు రూ.20 వేలు విలువచేసే భోజనం ప్లేట్లను వితరణగా అందించారు. మంగళవారం పాఠశాలకు వెళ్లిన ఆయన ప్రధానోపాధ్యాయులు విఎస్ హరిదాస్ సమక్షంలో ప్లేట్లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మోహన్, మురళి, శ్రీకాంత్, పొన్నప్పన్, షణ్ముగం, నాగేంద్రన్, రవి పాల్గొన్నారు.


## DOCUMENT MISSING

I M.KESAVA REDDY S/O M.MUNASWAMY REDDY DO.NO.4-150,DODDIPALLE VENKATAGIRIKOTA CHITTOR DIST A.P.-517424.HERE WITH DECLARE THAT I HAVE LOST ORIGINAL GIFT SETTLENT DOCUMENT BEARING NUMBER 3444/2010 AT MY HOUSE SHIFTING, IF ANY ONE FOUND PLEASE CONTACT ABOVE ADDRESS. TODAY ONWARDS I USED TO CERTIFY COPIES GIFT DEED DOCUMENTS FOR MY PROPERTY TRANSACTION. IF ANY ONE FOUND AND USED THAT ABOVE ORIGINAL DOCUMENTS BECOME ILLEGAL AND AVOID TRANSACTION AND MY SELF TAKING LOAN FROM "VERITAS FINANCE" VENKATAGIRIKOTA BRANCH BY PLEDZING C.C.COPY OF GIFT DEED DOC.NO.3444/2010.

**In The Court of the V Additional District Judge of Tirupati**
**E.P.No.1/2019, O.S.No.48/2010**

A. Ananda Naidu ...Decree Holder

V/s

Smt. U.Bhanu Priya ...Judgment Debtor

**NOTICE TO THE JUDGMENT DEBTOR**

Smt. U.Bhanu Priya W/o U.Suresh Babu R/o D.No.11-49/1, Sivalaya Street, Yogimallavaram Village, Tiruchanoor Post, Tirupati rural Mandal, Tirupati District.

Please take notice that the above Execution Petition filed by the Decree Holder against you for the execution of registered sale deed in terms of the decree passed by the above Hon,ble court is posted on 20.06.2024 for your appearance. If you fail to appear before the above court the case will be decided in your absence.

You should appear before the said court on 20.06.2024 at 10.30 am either in person or through an Advocate.

**B.NARAHARI REDDY**
Advocate for Decree Holder,
Sivalayam Street, Tirupati

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
బుధవారం
19 జూన్ 2024

అనుమతులు లేకుండానే..

# పుట్టగొడుగుల్లా కోచింగ్ సెంటర్లు..

- వీధికో నవోదయ కోచింగ్ సెంటర్
- వేలల్లో ఫీజులు వసూళ్లు
- విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలు కూడా..
- నిద్రావస్థలో మండల విద్యాశాఖ

**ప్రజాశక్తి -పుంగనూరు :** నవోదయ అర్హత పరీక్షలో సీటు సాధిస్తే ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ ఉచితంగా చదువు, వసతి, భోజనం కల్పిస్తారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వబడుల్లో విద్యను అభ్యసిస్తున్న వారికి మాత్రమే 75శాతం రిజర్వేషన్ సౌకర్యం ప్రభుత్వం కల్పించింది. వీరికి బోధన కూడా అత్యున్నత ప్రమాణంలో ఉంటుంది. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో 80మందికి మాత్రం ప్రవేశం కల్పిస్తారు. వీరి అర్హతకు నిర్వహించే పరీక్ష ఇంగ్లీష్‌తో పాటు ఆయా రాష్ట్రాల ప్రాంతీయ భాషలో నిర్వహిస్తారు. మెరిట్ ఆధారంగానే సీట్లు కేటాయిస్తారు. పుంగనూరు మున్సిపల్ కేంద్రంలో అనుమతులు లేని నవోదయ కోచింగ్ సెంటర్లు చాలా వెలిశాయి. ఈ సెంటర్లలో నవోదయ పరీక్షలో అర్హత సాధించేందుకు సుమారు ఏడాది పాటు ప్రత్యేక శిక్షణ తీసుకుంటారు. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వబడుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మాత్రమే నవోదయ ఎంపికలో అధిక ప్రాధాన్యత ఉంటుంది. పుంగనూరులో సుమారు ఐదు నవోదయ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. ఈ ఐదు సెంటర్లలోనూ సుమారు 500 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. విద్యార్థులందరూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చి ఈ సెంటర్లలో శిక్షణ పొందుతున్నారు. వీరంతా ప్రభుత్వ బడుల్లో చదువుతున్నట్లు తెలుస్తుంది.

ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు కోచింగ్ సెంటర్‌లో ఉంటే వారికి హాజరు ఎలా వేస్తున్నారు అర్థం కావడం లేదు. కోచింగ్ సెంటర్ల నిర్వహణ బయటకు పొక్కకుండా రహస్యంగా ఎవరికి ఎలాంటి అనుమానాలు లేకుండా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ విద్యార్థులకు ఇస్తున్న మధ్యాహ్న భోజనం, చిక్కి, కోడిగుడ్డు, వంట చేసే వాళ్ళకి డబ్బులు, స్టూడెంట్ కిట్ అనగా స్కూల్ బ్యాగ్యు, యునిఫామ్, టెక్స్ట్ బుక్స్ ఇవి ఏమైనట్లు అని పలు సందేహాలు వస్తున్నాయి. కోచింగ్ సెంటర్‌లో చదువుతూ ప్రభుత్వబడుల్లో నమోదు అయినట్లు తప్పుడు సర్టిఫికెట్లు ఇస్తున్న ఉపాధ్యాయులపై విచారణ చేపట్టాలి. ప్రభుత్వానికి కోచింగ్ సెంటర్ నిర్వహణతో విద్యాశాఖలో భారీగా గండి పడుతుంది. అర్హత గలిగిన విద్యార్థులకు రిజర్వేషన్లు అన్యాయం జరుగుతున్నది. నవోదయ, సైనిక్ స్కూల్ కోచింగ్ సెంటర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లలో స్కామ్ జరుగుతున్నది దీనిపై ఉన్నతాధికారులు దష్టి సారించాలి. ఎలాంటి అనుమతులు లేని కోచింగ్ సెంటర్‌తో పాటు వసతి గహాలు నిర్వహణ కూడా జరుగుతున్నది. వారికి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారు. ఒక్కో కోచింగ్ సెంటర్ ఒక విద్యార్థికి శిక్షణ ఇవ్వడానికి రూ.25వేలు ఫీజుతో పాటు, 5వేలు వసతి గహంలో ఉండడానికి మూడు పూట్ల భోజనంతో కలిసి డబ్బులు తీసుకోవడం జరుగుతుంది. పట్టణంలో విక్టరీ నవోదయ, కష్ణారెడ్డి చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో జ్ఞానవిద్య, జ్ఞానంబిక, గాయత్రి అకాడమీ మరి కొన్ని సెంటర్లు విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.

### కోచింగ్ సెంటర్లలో తనిఖీ చేపడతాం: ఎంఈవో

ఈవిషయమై పుంగనూరు మండలంలో ఉన్న ఎంఈఓలు చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డన్న చెట్టిలను వివరణ కోరగా పాఠశాలలు తెరచి 4రోజులు మాత్రమే అయ్యింది. నవోదయ కోచింగ్ సెంటర్లకు ఎవరైనా శిక్షణకు వెళ్ళినట్లయితే రిజిస్టర్‌లో వారి పేర్లు తొలగించాలని ఆదేశాలు ఇచ్చాము. అలాగే అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సెంటర్లలో తనిఖీ చేసి చర్యలు తీసుకుంటాం.

విద్యారంగంలో తనదైన శైలితో

# మదర్ అకాడమీ స్కూల్

**ప్రజాశక్తి- వెంకటగిరి రూరల్:** ఉత్తమమైన విద్యను అందించడానికి వెంకటగిరి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల తప్ప ప్రైవేటు విద్యాసంస్థలు లేని రోజుల్లో విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు తోట రమేష్‌బాబు మదర్ అకాడమీ స్కూల్‌ను ప్రారంభించడం జరిగింది. ఆనాటి నుంచి నేటికి 26 సంవత్సరాలు కావస్తున్నా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు విద్యతోపాటు, హాస్టల్ వసతులను కల్పించి విద్యార్థులను ఉన్నత శిఖరాలపై అధిరోహించేలా విద్యాబోధన అందిస్తున్నారు ఇక్కడి ఉపాధ్యాయులు. నాణ్యమైన విద్యతోపాటు నేటి సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పోటీతత్వాన్ని పెంపొందించే విధంగా అధ్యాపకులను నియమించి తద్వారా జనరల్ నాలెడ్జ్, క్రీడలు, శారీరిక దఢత్వానికి వ్యాయామం ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు తరగతులు ఉన్నాయి. ప్రతి క్లాస్‌కి పరిమితమైన సంఖ్యలో విద్యార్థులతో తరగతి గదులు అత్యాధునికంగా ఆహ్లాదకరంగా నిర్వహిస్తున్నారు. పాఠశాల ఆవరణలోనే ఆటస్థలం, అన్ని మౌలికవసతుల కల్పన, ఏ పాఠశాలకు లేనివిధంగా మదర అకాడమీ పాఠశాల ప్రత్యేకత సంతరించుకుంది. ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి నియమించుకోవడంలో యాజమాన్యం దిట్ట. వారికున్న అనుభవంతో ఇంగ్లీష్, గణితం, సైన్సు సబ్జెక్టులలో ప్రత్యేకశ్రద్ధతో విద్యార్థులకు విద్యను బోధించడం మంచి మార్కులు సాధించడానికి ప్రత్యేక కృషి నిత్యం జరుగుతూనే ఉంటుంది.

# ఉత్తమ ఫలితాల సాధనకు శ్రీవిజ్ఞాన్ హైస్కూల్

**ప్రజాశక్తి- తిరుపతి సిటి:** విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు శ్రీవిజ్ఞాన హైస్కూల్ ఉత్తమమని ఆ స్కూల్ కరస్పాండెంట్ ఏ.జనార్ధన్ నాయుడు తెలిపారు. స్థానిక ఎస్‌టివి నగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ శ్రీవిజ్ఞాన్ హైస్కూల్ భవ్యమైన భవిష్యత్తుకు ప్రత్యేక్ష సాక్ష్యమని, అందుకు ఎస్ఎస్‌సి 2024 పబ్లిక్ పరీక్షల్లో మా విద్యార్థులు సాధించిన ఫలితాలకే నిదర్శనమన్నారు. పదో తరగతి పరీక్షాఫలితాల్లో తమ విద్యార్థులు ఎ.పార్థసారధి 535/600, కె.చరన్‌తేజ 534, బి.సింధు 529, కెవి.కుసుమ 491, ఎస్.తిరుమలేష్ 485, ఎ.మానస 474, బి.రాజు466, ఎన్.భావని 450, పి.జనయ్ 448, ఎన్.లికిత 437, ఎ.అభిషేక్ 427, విఆర్.భానుశ్రీ 406 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన ప్రాంగాణంలో, అహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అన్ని విధాలుగా అనుకూలమైన ప్రదేశంలో స్కూల్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థి స్థాయి ఏదైనా విశిష్ట ఫలితం మా శ్రీవిజ్ఞాన లక్ష్యమన్నారు. అడ్మిషన్లు జరుగుతున్నాయని, వివరాలకు 94419 50036, 77803 85006 ఫోన్ నెంబరును సంప్రదించాలన్నారు.

**ప్రత్యేకతలు**

- విశేష అనుభవం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులచే బోధన.
- విద్యార్థులకు ఒత్తిడిలేని విద్య.
- ఉచిత స్టడీ అవర్స్ నిర్వహణ.
- మినరల్ వాటర్ సౌకర్యం.
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.
- లీడ్‌ప్రోగ్రామ్ ద్వారా అధునాతన విద్యాబోధన.
- విశాలమైన తరగతి గదులు.
- స్మార్ట్ టీవీ ద్వారా ఆడియో, వీడియో లెసన్స్.
- యాక్టివిటి ఆధారిత బోధన.
- ఇంటి వాతావరణాన్ని కలిగిన హాస్టల్ సౌకర్యం కలదు.
- అధునాతన పరికరాలు కలతిగిన సైన్స్ ల్యాబ్.
- కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం.
- అత్యుత్తమ ఫలితాల సాధన.
- హాస్టల్ వసతి కలదు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 46 అర్జీలు

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మందిరంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్‌లో అర్జీదారుల నుంచి అర్జీలను కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పిడి రాజశేఖర్, ట్రైనీ కలెక్టర్ హిమవంశీలు జిల్లాలోని నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 46 అర్జీలు అందగా ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 35, నేషనల్ హైవే 1, అగ్రికల్చరల్ శాఖ 1, డిఆర్‌డిఏ1, చిత్తూరు మున్సిపల్‌శాఖ 1, విభిన్న ప్రతిభావంతుల శాఖ 1, పోలీసుశాఖ 1, జిల్లా ఎంప్లాయిమెంట్ 1, హౌసింగ్ శాఖ 1, విద్యుత్ శాఖ 1, డిసిఓ ఆరోగ్యశ్రీ 1, డిసిఓ ఎపిఎస్‌డబ్ల్యూ ఆర్ఐఈఎస్ 1. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందే అర్జీల పరిష్కారం పై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని జవాబుదారీతనంతో సకాలంలో తగుచర్యలు తీసుకోవాలన్నారు.

### నగరపాలక కార్యాలయంలో

నగరపాలక కార్యాలయంలో మంగళవారం ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని కమిషనర్ డాక్టర్ జె.అరుణ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం సంబంధించి 4, ప్రధాన కార్యాలయం సంబంధించి 2 వినతులు అందాయన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందే వినతులను నిర్ణీత సమయంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సహాయ కమిషనర్ రామకష్ణుడు, ఎంహెచ్వో డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న నరగ కమిషనర్ అరుణ

# బకాయి వేతనాలు చెల్లించండి..

### కలెక్టర్‌కు సిఐటియు వినతి

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు చిత్తూరు జిల్లా నేచురల్ ఫార్మింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాదర్బార్‌లో కలెక్టర్‌కి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, కోశాధికారి హనుమంత్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భారతి మాట్లాడుతూ 16 నెలలుగా తమకు జీతాలు రావడం లేదని ఇలా అయితే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. పని చేస్తున్నా వేతనాలు ఇవ్వడంలో తారతమ్యాలు చూపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని, ప్రమాద భీమా సౌకర్యం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పనిచేయించుకుని నట్టేట ముంచడం సిగ్గు చేటని అన్నారు. కొత్త ప్రభుత్వం బకాయి వేతనాలు ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలన్నారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం : కలెక్టర్ హామీ**

నేచురల్ ఫార్మింగ్ వర్కర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని, జిల్లా పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ స్పందనకు కార్మికులు అభినందనలు తెలియజేశారు. యూనియన్ నాయకులు మురళి, సుబ్రహ్మణ్యం, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

# ఏనుగు దాడుల నియంత్రణకు చర్యలు

### సిసిఎఫ్ నాగేశ్వరరావు

**ప్రజాశక్తి - రామకుప్పం:** రామకుప్పం మండల అటవీ సరిహద్దు గ్రామాల వైపు వస్తున్న ఏనుగులను నియంత్రించేందుకు అన్నివిధాలా చర్యలు తీసుకుంటామని సిసిఎఫ్ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని పీఎంకే తాండాలో ఆయన పర్యటించి.. ఇటీవల ఏనుగు దాడిలో మతి చెందిన కన్నానాయక్ కుటుంబసభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. గత ఐదేళ్లుగా ఏనుగుల దాడుల నివారణ కోసం అటవీ సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన కందకాలు పూడిపోయి, సోలార్ విద్యుత్ కంచె పాడైపోవడంతో ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయని దీంతో ఇటీవల పీఎం తాండాకు చెందిన కన్నానాయక్‌పై ఏనుగు దాడిచేసి చంపిందన్నారు. ఈ విషయమై సీఎం చంద్రబాబు నాయుడు తమ దిగ్భ్రాంత్రిని వ్యక్తం చేశారని, తక్షణమే ఏనుగుల దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని తమను ఆదేశించారని తెలిపారు. కందకాల్లో పూడికతీత, సోలార్ విద్యుత్ కంచె పునరద్ధారణ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఏనుగుల కదలికలు తెలుసుకునే ట్రాకర్ల సంఖ్య పెంచాలని, వారికి జీపు కేటాయించాలని టీడీపీ మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ సర్పంచులు కష్ణానాయక్, గంట్లప్పగౌడు ఆయన దష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. జిల్లా డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి, అడిషనల్ డిఎఫ్ఓ వేణుగోపాల్, కుప్పం రేంజర్ శివశంకర్, ఫారెస్టర్ బాబు ప్రసాద్, డిఆర్ఓ పుల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని కలిసిన యుటిఎఫ్ నాయకులు

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్**

నూతన విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. విద్యారంగంకు సంబంధించిన అంశాలపై ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరినట్లు యుటిఎఫ్ నాయకులు మణికంఠ, జీవీ.రమణ, సోమశేఖర్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ.మనోహర్ కుమార్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఛైర్మెన్ శ్రీనివాసరావు వున్నారు.

నారా లోకేష్‌కు అభినందనలు తెలుపుతున్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు

# 'కాంప్రె హెన్సీవ్ కేన్సర్ కేర్' ప్రారంభం

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి 'కాంప్రెహెన్సీవ్ కేన్సర్ కేర్' కార్యక్రమాన్ని రెండవ బ్యాచ్‌ను మంగళవారం లాంఛనంగా ప్రారంభించినట్లు అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వైద్యాధికారులకు, ఎంఎల్‌హెచ్‌పిలకు, ఏఎన్ఎంలకు 30 సంవత్సరాల పైబడిన వారికి వివిధ రకాల కేన్సర్, సర్వైకల్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఓరల్ కేన్సర్‌పై స్క్రీనింగ్ ఎలా చేయాలి అనేదానిపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ అన్ని జిల్లా హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్‌లో కూడా జరుగుతుందన్నారు. ఒక్కో బ్యాచ్‌కి 40మంది చొప్పున జూలై 10వ తారీకు వరకు ఈ కార్యక్రమం పూర్తిచేసి, ఇంటింటి స్క్రీనింగ్ సర్వే చేసి మెడికల్ కాలేజ్‌లో ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ శిక్షణలో అందరూ అన్ని విషయాలను తెలుసుకుని స్క్రీనింగ్ కార్యక్రమాన్ని పక్కాగా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సిడి కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష, డిపిఓ డాక్టర్ హర్షవర్ధన్, ఎపిడీమియాలజిస్ట్ శ్రీవాణి, టిఓటిలు డాక్టర్ దేవరాజ్ డెంటిస్ట్, డాక్టర్ మీనా సైయడ్, డాక్టర్ మాధవి స్త్రీల వైద్య నిపుణులు పాల్గొన్నారు.

కార్యాక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకట ప్రసాద్

# స్విమ్స్ డైరెక్టర్‌గా డాక్టరు జగదీష్..?

**ప్రజాశక్తి- తిరుపతి సిటి**

**శ్రీవెంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ (స్విమ్స్) డైరెక్టర్‌గా ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, బర్డ్ మాజీ డైరెక్టర్ డాక్టరు గుడారు జగదీష్ రానున్నారు.. ఈ మేరకు రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు అందే అవకాశం ఉందని, వైద్యరంగలో చర్చ నడుస్తోంది. గతంలో బర్డ్ హాస్పిటల్ డైరెక్టర్‌గా వివేష అనుభవం గడించిన ఆయన ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పలు హాస్పిటల్స్‌లో సంక్లీష్టమైన ఆర్థోఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తుండడం గమనార్హం.**

పోలియో భారినపడినా ప్రజలు జీవితాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్న ఒక నిరంతర వైద్యశ్రామికుడు డాక్టరు జి.జగదీష్. అంగవైకల్యంలేని సమాజాన్ని చూడాలన్న ధ్యేయంతో గత 40 సంత్సరాలకు పైగా వైద్యరంగంలో విరామమెరగని ఆయన సేవ ప్రపంచ వ్యాప్తంగా సుప్రసిద్ధ కీర్తిని గడించి పెట్టింది. ప్రత్యేకించి అంగవైక్యలం ఎవ్వరికి శాపం కాదు అని నిరూపించడంలో డాక్టరు గుడారు జగదీష్ చేసిన కృషి అనన్యసామాన్యం. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన ఎంబిబిఎస్, ఆర్థోపెడిక్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్, అమెరికాలోని యుఎస్ఎఐఎం యూనివర్శిటీ నుంచి ఎంసిహెచ్ పూర్తిచేసిన తర్వాత, విదేశాల్లోని ప్రముఖ సంస్థల నుంచి వచ్చిన ఎన్నో ఆహ్వానాలు కాదని మాతృభూమికి సేవ చేయడాకి కట్టుబడి ఉన్నారు.



1981లో వైద్యునిగా తనవృత్తిని ప్రారంభించి, దక్షిణాసియాలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థ బర్డ్ ట్రస్ట్ హాస్పటల్ (బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సర్జరీ, రీసెర్చ్ అండ్ రిహాబిలిటేషన్)కి డైరెక్టర్, ఆర్థోపెడిక్స్ విబాగాధిపతిగా పదవీ విరమణ చేసే వరకు బర్డ్ అభివృద్ధికి కృషిచేశారు. జగదీష్ అంటే బర్డ్, బర్డ్ అంటే జగదీష్ అనే నానుడి ప్రజల్లో నిలిచిపోయింది. వెన్నుముక సమస్యలతో బాధపడే సుమారు మూడువేల మందికిపైగా విజయవంతమైన శస్త్రచికిత్సలు నిర్వహించి, వారు తమ సాధారణ విధులు నిర్వహించుకునేలా చేయడంలో ఆయన కృషి ఎనలేనిది. 2019లో పదవీవిరమణ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పలు ఆసుపత్రుల్లో తమ సేవలను అందిస్తున్నారు. ఇటీవల ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడంతో చంద్రబాబుతో డాక్టరు జగదీష్‌కు ఉన్న పరిచయంతో స్విమ్స్ డైరెక్టర్‌గా రానున్నారు. ఎన్నికల సమయంలోనే తను కలిసిన డాక్టరు జగదీష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్యసేవలు అందించడంలో యాక్టివ్‌గా ఉన్నారుగా, అధికారంలోకి వచ్చిన వెంటనే నీసేవలను తప్పకుండా వినియోగించుకుంటాం, నీఅవసరం ఆసుప్రతులకు ఉంది అంటూ అందరి ముందు మాటా ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతులు చేపట్టిన చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రక్షాళన మొదలెట్టారు. అందులో భాగంగా పలువురు అధికారులను మార్పుచేసి, స్థానం చలనం కల్గిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్విమ్స్ కొత్త డైరెక్టరుగా డాక్టరు గుడారు జగదీష్‌ను నియమించేందుకు సంసిద్ధం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈమేరుకు త్వరలో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

టిటిడి ధార్మిక సంస్థలు నిర్వహిస్తున్నటువంటి స్విమ్స్, బర్డ్, సెంట్రల్ హాస్పిటల్, అశ్విని హాస్పిటల్, ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజ్, అన్ని చర్చి మెడికల్ హబ్‌గా అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని డాక్టర్ జగదీష్ తెలిపారు.

## పూతలపట్టులో భారీ వర్షం

**ప్రజాశక్తి- పూతలపట్టు**

మండలంలో మంగళవారం సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు ఏడతెరిపిలేని భారీ వర్షం కురిసింది. దీంతో వేరుశనగ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ మొదట్లో వర్షాలు విస్తారంగా పడడం ఆనందంగా ఉందని రైతులు అంటున్నారు. భారీ వర్షంతో మురుగు కాలువలపై నీరు పొంగిపొర్లాయి.

## విద్యార్థులకు భోజన ప్లేట్లు వితరణ

**ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్:** నగరి మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో రజనీకాంత్ అనే దాత 200 మంది విద్యార్థులకు రూ.20వేలు విలువచేసే భోజనం ప్లేట్లను వితరణగా అందించారు. మంగళవారం పాఠశాలకు వెళ్లిన ఆయన ప్రధానోపాధ్యాయులు వివిఎస్ హరిదాస్ సమక్షంలో ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. గ్రామస్థులు మోహన్, మురళి, శ్రీకాంత్, పొన్నప్పన్, షణ్ముగం, నాగేంద్రన్, రవి పాల్గొన్నారు.

## పంచాయతీకి ఆదాయం

**ప్రజాశక్తి- సోమల:** మండలం నంజంపేట గ్రామపంచాయతీ వారపు సంతకు నిర్వహించిన వేలంపాటలో పంచాయతీకి రూ.1,01000లు ఆదాయం వచ్చినట్లు ఈఓఆర్‌డి లక్ష్మీదేవి తెలిపారు. స్థానిక సచివాలయంలో నిర్వహించిన వేలంపాటలలో పంచాయతీకి గత ఏడాది కంటే తక్కువ ఆదాయం వచ్చిందని, గత ఏడాది రూ.1,41000లు ఆదాయం రాగా ఈఏడాది రూ.1,01000లు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి సబితా తెలిపారు. సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ జిన్నా పాల్గొన్నారు.

## నేడు వారపు సంత, ప్రైవేటు బస్టాండు వేలం

**ప్రజాశక్తి- సోమల:** సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు సచివాలయంలో వారపు సంత, ప్రైవేటు బస్టాండు నిర్వహణకు గాను 19వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు సర్పంచ్ అధ్యక్షతన వేలంపాటలు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి జయశంకర్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచినవారు పంచాయతీ నిబంధనల మేరకు ధరావతు చెల్లించి పాల్గొనవచ్చునని ఆయన పేర్కొన్నారు.

## పీఎం కిసాన్ నిధుల విడుదల

**ఆర్‌బికెలో ప్రత్యక్ష ప్రసారం**

**ప్రజాశక్తి- సోమల:** పిఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాలలో రైతులకు, ప్రజలకు టీవీ ద్వారా ప్రత్యక్షప్రసారాన్ని అందజేసినట్టు పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివకుమార్ తెలిపారు. మండలంలోని రైతులకు ప్రధానమంత్రి కిసాన్ నిధుల విడుదలపై అవగాహన కల్పించి ప్రధానమంత్రి ప్రసంగాన్ని టీవీల ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారి సుధాకర్ తెలిపారు.

## మండల మైనార్టీ కన్వీనర్ రాజీనామా

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ కన్వీనర్‌గా కొనసాగుతున్న సయ్యద్ ఖాదర్ బాషా ఆ పదవికి రాజీనామా చేశారు. రాజీనామాను మైనార్టీసెల్ రాష్ట్రచైర్మన్ హాబిల్ అబ్దుల్ రెహమాన్‌కు మంగళవారం రాజీనామా పంపినట్లు తెలిపారు.

## ముత్యాలమ్మకు పొంగళ్లు

**ప్రజాశక్తి- వెదురుకుప్పం:** మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ, పచ్చికాపల్లం పేటలో వెలసిన గ్రామదేవత ముత్యాలమ్మకు గ్రామస్తులు పొంగళ్లు పెట్టారు. మంగళవారం కోణంగిపల్లె గ్రామానికి చెందిన గ్రామస్తులు కలిసికట్టుగా అమ్మవారికి పొగళ్లులో పెట్టి నైవేథ్యం సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## వైభవంగా కొళ్లాపురెమ్మ జాతర

**కార్వేటినగరం:** మేజర్ పంచాయతీ కార్వేటినగరం బీసీ కాలనీలో వెలసిన శ్రీ కొళ్లాపురెమ్మ అమ్మవారి జాతరను మంగళవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విరాట్‌ను వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు, అభిషేకాలు చేట్టారు. అనంతరం అమ్మవారిని పట్టువస్త్ర, సుగంధర భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అమ్మవారికి అంబళ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# 'బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి'

**ప్రజాశక్తి- రామకుప్పం:** మండలంలో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ ఈశ్వరయ్య ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఉపాధ్యాయులతో సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో పేదవిద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు, మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే పుస్తకాలు, షూలు బట్టలు, విద్యాసామాగ్రితో పాటు మధ్యాహ్న భోజనం వసతి కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి రాధాకష్ణ, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

రామకుప్పంలో..

**సోమల:** బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పనిలో ఉండరాదని ఎంపీడీవో నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, విద్యాశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఈఓ శివరత్నమ్మ, ఏపిఎం శివ, వెల్ఫేర్ అసిస్టెంట్లు సీఆర్పీహెచ్‌ఎంలు పాల్గొన్నారు.

**చిత్తూరు డెస్క్:** బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని ఎంపీడీవో శివశంకర్ అన్నారు. మంగళవారం బంగారుపాళ్యం మండలం అభివద్ధి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నేను బడికి పోతా కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో శివశంకర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన 16 సంవత్సరాలకు లోపల గల పిల్లలను పనిలో ఉంచుకున్న వారిపై శాఖాపరమైన చర్యలు చేపడుతామని బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్లు చూడాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి-2 రమేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జూలై 12వ తేదీ వరకు నేను బడికిపోతా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం తెలిపారు. మంగళవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు విషయమై మండలస్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఈవోలు మాట్లాడుతూ నేను బడికి పోతా అనే కార్యక్రమం ప్రస్తుతం జరుగుతోందని జూలై 12 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ అంశంపై జిల్లా, మండలస్థాయి, పాఠశాల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈకమిటీకి జిల్లా స్థాయిలో డిఈఓ, ఏపీసి, జడ్పీ సీఈఓలు మెంబర్లుగా ఉంటారన్నారు. మండల స్థాయిలో అర్బన్ అయితే మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలు, హాస్టల్‌వార్డెన్, సిడిపిఓలు మెంబర్లుగా ఉంటారన్నారు. అలాగే పాఠశాల స్థాయిలో స్కూల్ చైర్మన్, హెచ్‌ఎంలు, సీఆర్పీ, వెల్ఫేర్ అసిస్టెంట్లు మెంబర్లుగా ఉంటారన్నారు. ఎంపీడీవో, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి : ఎంపీడీవో

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి**

గ్రామాలలో పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఎంపీడీవో రాజేష్ అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తాగునీరు, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలలో పేడదిబ్బలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈవో పీఆర్‌డి రాజేంద్ర బాలాజీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ద్వారా సరఫరా అయ్యే తాగునీటి పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పైప్‌లైన్ లీకేజీలు తదితర వాటిని గుర్తించి ఎప్పటికప్పుడు సరిచేయాలన్నారు. వర్షాల కారణంగా వ్యాధులు ప్రభలే ఆస్కారం ఉన్నందున తాగునీరు పారిశుద్ధ్యంపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లోకనాథం మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో సరఫరా అయ్యే తాగునీటిని శాంపిల్స్ తీసుకుని పరీక్షించాలని తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తాగునీటి శాంపిల్స్‌ను పరీక్షించే కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌బిఎం మండల కోఆర్డినేటర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

## 'టిడిపిలోనే బీసీలకు సముచిత స్థానం'

**ప్రజాశక్తి- పుంగనూరు:** బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని టిడిపి నేత, సీనియర్ న్యాయవాది వెంకటముని యాదవ్, యాదవ సంఘం నేత డాక్టర్ అప్పిరెడ్డి యాదవ్ అన్నారు. యాదవ సామాజికవర్గానికి చెందిన పల్లశ్రీనివాస్ యాదవ్‌కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడంపై పుంగనూరు ఎన్టీఆర్ సర్కిల్లో యాదవుల ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసినప్పటినుండి కూడా బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అలాగే నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు కూడా అదే బాటలో పయనిస్తున్నారని అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్ష పదవి పల్లశ్రీనివాస్ యాదవ్‌కి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణ, నాయకులు పాల్గొన్నారు.

## 'చిత్తూరు నగరాన్ని అభివృద్ధి చేయాలి'

**కలెక్టర్‌కు వినతి**

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** చిత్తూరు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్‌కి అభివృద్ధి వేదిక కార్యదర్శి చైతన్య, ఉపాధ్యక్షులు సురేంద్రనాథ్‌లు 15 సమస్యల వినతిపత్రాన్ని అందజేశారు. కలెక్టర్ నాయకులతో మాట్లాడుతూ చిత్తూరు నగర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని, మునిసిపల్ కమిషనర్‌తో మాట్లాడి మున్సిపాల్టీ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.




ఫోటో: 4. కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

## ఇంటి పట్టాలను రద్దు చేయండి!

**ప్రజాశక్తి - రామకుప్పం :** మండలంలోని 89 పెద్దూరులో గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇంటిస్థలాలను రద్దు చేయాలని గ్రామస్తులు తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 2019 సంవత్సరంకు ముందు గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని అంగన్వాడీ కేంద్రం, పశువుల ఆసుపత్రికి వినియోగించేందుకు సిద్ధం చేశామన్నారు. 2023లో 12మందికి ఇంటిపట్టాలు పంపిణీ చేశారు. ఇందులో స్థలం సరిపోకపోవడంతో ఒకరికొకరు గొడవలు పడుతున్నారని, గ్రామపెద్దల సమక్షంలో ఈ స్థలాన్ని అంగన్వాడి, పశువుల ఆసుపత్రి కేంద్రాలకు ఉపయోగించాలని కోరారు.

## భవిత కోసం.. బడికి పోతా..!

**ప్రజాశక్తి - రామకుప్పం:** మానసిక వికలత్వం కలిగిన పిల్లల భవిత కోసం.. బడికి పోతా కార్యక్రమాన్ని ఎంఈఓ నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రామకుప్పంలోని భవిత కేంద్రంలో నిర్వహించారు. మండలంలో సిడబ్ల్యూఎస్‌ఎన్ పిల్లల్ని గుర్తించాలని కోరారు. వారిని బడికి పంపటం వల్ల ప్రభుత్వం ద్వారా అందే సదుపాయాలు, వారికి ఉన్న అవకాశాలను గురించి పిల్లల తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీఎస్ బి.ఉమాదేవి, ఎన్.నాగభూషణం, ఫిజియో థెరపీస్ట్ రాజా పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరం

## -బీసీ సంక్షేమ జిల్లా అధికారి చంద్రశేఖర్

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరమని బీసీ సంక్షేమ జిల్లా అధికారి ఎస్.చంద్రశేఖర్ అన్నారు. తొట్టంబేడు ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం, శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహం, బాలుర కళాశాల వసతి గృహాలను ఆయన సందర్శించారు. వసతి గృహ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. వారికి చెరో రూ.1,116 నగదు

విద్యార్థులను సన్మానిస్తున్న బిసి వసతి గృహం సంక్షేమాధికారి

బహుమతి అందించి ఆశీర్వదించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలకు అను గుణంగా చదివి మంచి పేరు తీసుకు రావా లన్నారు. పట్టుదలతో చదివితే తప్పకుండా ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చన్నారు. ఇందుకు వసతి గృహ వార్డెన్లు కూడా సహకారం అందిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు విజయకుమారి, శ్రీలక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.

## వీరభద్రుని ఆలయంలో అన్నదానం

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో కొలువై ఉన్న శ్రీ కల్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వహుకులు తుమ్మూరు ముని మోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా మీనుగుల రమాదేవి జ్ఞాపకార్థం అరవింద్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మీనుగుల వెంకట్ , కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

బిసి వసతి గృహాలకు చేరిన ఇన్వెర్టర్లు

## బిసి వసతి గృహాలకు చేరిన విద్యుత్ ఇన్వర్టర్లు

**ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:** మండలంలోని బిసి వసతి గృహానికి మంగళ వారం విద్యుత్ ఇన్వెర్టర్లు చేరాయి. సంక్షేమ వసతి గృహంలో నిత్యం విద్యుత్తు సరఫరాను నిలిపి వేయ డంతో విద్యార్థిని విద్యార్థులు రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతుండడం గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాలకు ఇన్వెర్టర్ మంజూరు చేసింది. ఈ ఇన్వెర్టర్లు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహాలకు మంగళవారం అందించారు. ఈ ఇన్వెర్టర్‌ను బుచ్చినాయుడు కండ్రిగ బిసి వసతి గృహ అధికారి ఎస్ రామయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాధికారి మాట్లాడుతూ వర్షాకాల సమయంలో విద్యుత్తు సరఫరా వేళాపాళా లేకుండా నిలిపివేయడంతో విద్యార్థులు భోజన సమయంలో చదువుకునే సమయంలో తీవ్ర అంతరాయం కలుగుతోందని విద్యార్థుల సమస్యను పరిష్కరించడం ఆనందంగా వుందన్నారు.

## గణపతి ఎల్లప్పకు ఘన స్వాగతం

**ప్రజాశక్తి - క్యాంపస్ :** శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి పాదయాత్రతో బయలుదేరిన గజేంద్ర గణపతి ఎల్లప్పకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు స్వాగతం పలికారు. ప్రతి పక్షంలో ఉన్న నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చూడాలని శ్రీ వేంకటేశ్వర స్వామికి మొక్కుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా రాష్ట్ర ప్రజలు బాగుపడాలన్న రాష్ట్రంలో విద్యార్థులు నిరుద్యోగులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న నారా చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని ఉద్దేశంతో వారు ఈ మొక్కను మొక్కుకున్నారు. తన కోరిక నెరవేరగానే కుప్పం నుండి తిరుమల కొండకు 14 వ తేదీ ఉదయం పాదయాత్ర బయలుదేరి తిరుమలకు చేరుకున్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం విద్యార్థులు ఘనస్వాగతం పలుకుతూ రాష్ట్రంలో మీ లాంటి కార్యకర్తలు ఉండడం వల్లే నేడు రాష్ట్రంలో టిడిపి మళ్లీ అధికారంలోకి వచ్చిందని, వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రామకృష్ణ నాయుడు, ఏఐఎస్ఎఫ్ నేత చిన్న, బిసన్న, శ్రీరామ్, రామాంజిని, బషీర్, సురేష్ నాయక్, లక్ష్మన్న, మళ్లీ, రంగన్న పాల్గొన్నారు.

## మాజీ సర్పంచికి మాతృ వియోగం

**ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ :** వెంకటగిరి మండలంలోని యాత్రలు గ్రామ పంచాయతీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బర్రె రామచంద్ర రెడ్డి మాతృమూర్తి మంగళ వారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే వెంకటగిరి మండల టిడిపి అధ్యక్షులు పప్పు చంద్రమోహన్ రెడ్డి, మరికొందరు ఆమె భౌతిక దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. సాయంత్రం మాజీ సర్పంచ్‌ను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి టిడిపి మీ కుటుంబానికి అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్రీరామదాసు గంగాధరం, తిరుపతి పార్లమెంటరీ కార్యవర్గ సభ్యులు మగ్గం వెంకటాచలం, యూనిట్ సభ్యులు నక్కల వెంకటేశ్వర్లు, శివ నారాయణ, జీకేపల్లి బాబు నాయుడు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

## నాడు- నేడు పనుల తనిఖీ

**ప్రజాశక్తి - తిరుపతి డెస్క్:** నాగలాపురం మండలంలోని బీరకుప్పం, కొట్టకాడు, వేంబాక్కం పాఠశాలను మంగళవారం తిరుపతి జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామచంద్ర రెడ్డి, ఐఈ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నాడు- నేడు పనులను తనిఖీ చేసి ఈ నెల 30 వ తేది లోపు పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు కావలసిన మౌలిక వస్తువులను సమకూర్చుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ చూపించిన ప్రధానోపాధ్యా యులకు అభినందనలు తెలిపారు. అనం తరం నాగలాపురంలోని భవిత కేంద్రాన్ని పరిశీలించి ఐఈఆర్పిలతో మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులను సర్వేల ద్వారా గుర్తించాలని, నమోదు శాతం పెంచాలని భవిత కేంద్రాలకు క్రమం తప్పకుండా వచ్చేటట్లు చూసుకోవాలని సూచించారు. వారికి కావలసిన ఉపకారణాలను, ఫిజియో తెరఫీ, ఎస్కార్ట్ అలవెన్సు మంజూరు చేస్తామని అందువల్ల విద్యార్థులను ఎక్కువ మందిని గుర్తించి నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జనార్ధన రాజు, ఐఈఆర్పి జయపాల్, వసంత పాల్గొన్నారు.

## బాలల భవిష్యత్తే..రాష్ట్ర భవిష్యత్తు: ఎమ్మెల్యే

**ప్రజాశక్తి -రామచంద్రాపురం:** బాలల భవిష్యత్తు పైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పెరుమాళ్లపల్లి పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే మంగళ వారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఫర్నిచర్, కాంపౌండ్ వాల్, గ్రౌండ్ మరమ్మతులు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించారు. బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికులుగా మారుతు న్నారని, అలాంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించా లన్నారు. అనంతరం విద్యార్థులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వి శేఖర్, డిప్యూటీ ఈవో బాలాజీ, ఎంఈఓ, ప్రభుత్వ అధికారులు, నాయకులు ఈశ్వర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, బడి సుధాయాదవ్, కత్తి సుధాకర్, బిరుదుల భాస్కర్ రెడ్డి, దొడ్ల కరుణాకర్ రెడ్డి, పెరుమాళ్ళపల్లి సర్పంచ్ జోగి మోహన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెరుమాళ్లపల్లిలో విద్యార్థులకు స్కూలు బ్యాగులు అందిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి డెస్క్:** యర్రావారిపాళెం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ బిటి శ్రీదేవి అధ్యక్షతన విద్యార్థులకు ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం స్కూల్ బ్యాగులు, పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత సుమారు 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు సన్నద్ధమయ్యారన్నారు. విద్యా వ్యవస్థను మరింత పటిష్టపర చడానికి నారా లోకేష్ కి బాధ్యతలు అప్పగించారన్నారు. పదవ తరగతిలో ఆదర్శ పాఠశాల రాష్ట్ర స్థాయిలో మంచి మార్కులు సాధించినందుకు సిబ్బందికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలసుబ్రమణ్యం, సీనియర్ నాయకులు, బాలస్వామి, ఎంపిడివో, సర్పంచ్, రెవెన్యూ, మండల స్థాయి అధికారులు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిన్నగొట్టిగల్లు:** భాకరాపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూలు కిట్లు పంపిణీలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థ అభివృద్ధికి భరోసా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి, నాయకులు ఆర్‌వి రమణారెడ్డి, సంద్రా మోహన్ రెడ్డి, కండక్టర్ నాగిరెడ్డి, కొట్టే శివకుమార్,చంద్ర మోహన్, గూడూరు సుబ్రహ్మణ్యం, గుంతాటి సహదేవయ్య, టిడిపి వెంకీ,గొల్లపల్లి చెంగల్రాయులు, మాజీ సర్పంచ్ రమేష్ , అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో సీఎం ఫొటోలు ఏర్పాటు

**ప్రజాశక్తి-తిరుపతి (మంగళం):** మంగళం ప్రాంత పరిధిలోని సప్తగిరి కాలనీ, మంగళం క్వార్టర్స్, రణధీరపురం, తిరుమల నగర్, న్యూ మంగళం పంచాయతీ సచివాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చంద్రగిరి నియోజక వర్గ శాసన సభ్యులు పులివర్తి నాని ఫొటోలను స్థానిక టిడిపి, జనసేన నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ ఫొటోలను సచివాలయంలోని పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది చేతికి అందించి గోడలకు తగిలించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ టిడిపి, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ జాతర

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** రూరల్ మండలంలోని కేబీఆర్‌పురం పంచాయతీలో బీసీ కాలనీలో గొల్లల గంగమ్మ జాతరకు యాదవులు అందరూ కలిసి మహిళలతో పాటు అంబళ్లను తల మీద తీసుకెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. మేళ తాళాలతో బాణా సంచాల కాల్చి పెద్ద ఎత్తున జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేబీఆర్ పురం గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముత్యాల పార్థసాధి జన్మదిన వేడుకను నిర్వహిస్తున్న ఎస్‌సివినాయుడు

## ఘనంగా సారధి జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి మాజీ మున్సిపల్ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నేత ముత్యాల పార్థసారథి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నివాసంలో అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఎస్‌సివి నాయుడు ఆశీస్సులు తీసుకున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. ముత్యాల వెంకట కృష్ణ, పట్టెం జగదీష్, నారాయణ యాదవ్, ఎం. గోపి, శివ పాల్గొన్నారు.

ముక్కంటీశుని దర్శించుకున్న తెలంగాణ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి

## ముక్కంటి సేవలో మంత్రి ఉత్తమ్

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని తెలంగాణ నీటి పారుదల శాఖా మాత్యులు ఉత్తమకుమార్ రెడ్డి మంగళవారం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వదించారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సతీష్ మాలిక్, ఆలయ పర్యవేక్షకులు, సిఎస్‌వో నాగభూషణ్ యాదవ్, పీఆర్వో నాగభూషణ్ నాయక్, రవి, శ్రీనాథ్, ఆలయ తనిఖీదారు సుదర్శన్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## పానగల్ గంగమ్మకు ముక్కంటి సారె

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ లో వెలసిన పానగల్ గంగమ్మ జాతరను పురస్కరించుకుని అమ్మవారికి మంగళవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం తరపున సారె సమర్పించారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య ముక్కంటి ఆలయం నుంచి ఈ సారె తీసుకెళ్లారు. పానగల్ గంగమ్మ ఆలయం వద్ద అక్కడ అర్చకులకు ఈ సారె అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, టీడీపీ నేత సత్రవాడ ప్రవీణ్, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏవో కృష్ణారెడ్డి, ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జనసేన నాయకులు

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గూడూరు నియోజక వర్గం ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌ను పలువురు జనసేన నాయకులు మంగళవారం కలిశారు. జనసేన రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని కోట వాకాడు, చిట్టమూరు, గూడూరు రూరల్, చిట్టమూరు మండలాల జనసేన అధ్యక్షులు రౌతు శివ కుమార్, దామవరపు బాలసుబ్రమణ్యం సోమి సెట్టి మనోజ్, పాలిచెర్ల భాస్కర్, క్రాంతి కుమార్‌లతో పాటుగా, పట్టణ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇమ్రాన్ ఖాన్ , కుందర్తి నాగార్జున, వంశీ, దార కుమార్‌లు గూడూరు జనసేన కార్యాలయం నుండి పాదయాత్రగా వెళ్లి ఎమ్మెల్యే ను కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు

ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌ను సన్మానిస్తున్న జనసేన నాయకులు

అందించి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ జనసేన నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో కష్టించి పని చేశారని వారందరినీ గుర్తు పెట్టుకోవడంతో పాటు అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. అంతకు ముందు జనసేన కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ ను పలు మండలాల జనసేన నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఓసీ మోహన్, జనసేన నాయకులు మహేష్ , స్వరూప్, అక్బర్, కార్తీక్, మహేష్, భాస్కర్ , ఓంకార్, వసంత్ కుమార్, సాయి, శేఖర్, ముత్తు, సందాని భాష, శశి, తిరుపాలు, మస్తాన్, రాము, వేణు,ఉప్పు సాయి, తిరుపాల్, శ్రీను, గోపాల్, శేఖర్, వెంకట్ అడ్వకేట్ సుమన్ పాల్గొన్నారు.

# స్మార్ట్‌సిటీ నిర్మాణాలపై దృష్టి : కలెక్టర్

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

తిరుపతి స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో నిర్మాణంలో వున్న ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక దష్టి సారించాలని తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఛైర్మన్ తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ డైరెక్టర్ల 34వ సమావేశం ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ ప్రాజెక్టుల వివరాలు తెలియజేశారు. స్మార్ట్ సిటీ బోర్డు డైరెక్టర్లు అయిన డిల్లి నుండి సెంట్రల్ అండర్ సెక్రటరి రవిచంద్ర, తిరుపతి జిల్లా పోలిస్ ఎస్పి హర్షవర్ధన్ రాజు, తుడా వైస్ ఛైర్మెన్ వెంకట నారాయణలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొనగా, ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా వున్న రామచంద్రారెడ్డి, రమాశ్రీ పాల్గొన్నారు. ముఖ్యంగా ఐ ట్రిపుల్ సి నిర్మాణాలపై, సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణాలు, మల్టి లెవల్ పార్కింగ్ నిర్మాణాలపై చర్చిస్తూ పనులు పూర్తి కోసం ప్రత్యేక దష్టి సారించాలని, ప్రభుత్వం నుండి రావల్సిన నిధులపై ప్రభుత్వానికి

నివేదికలు పంపించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో తిరుపతి స్మార్ట్ సిటి జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హరికథ గానం

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

ఏడు రోజులు, 24 గంటలు నిరంతరాయంగా ఈనెల 23వ తేదీ వరకు కొనసాగుతున్న సప్తగిరి సంగీత సప్తాహం కార్యక్రమంలో మంగళవారం హరికథ గాన వైదుష్యంలో భాగంగా మదనపల్లి వాసి శివకుమారి హరికథ గానం ఎంతగానో ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన మండూరి లక్ష్మీ కుమారి , పసుపులేటి వరలక్ష్మి , గుండ్లూరు ముని లక్ష్మి , యండమూరి శిఖామణి.. ఇలా అనేక హరికథ గాన మహిళా శిఖామణులు వేమన విజ్ఞాన కేంద్రం ఆడిటోరియానికి విచ్చేసిన సభికులను మంత్రముగ్ధుల్ని చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన శాస్త్రీయ సంగీత కళాకారులకు భోజన, వసతులను సమకూరుస్తూ.. పాస్ మనోవికాస్ కేంద్రం నిర్వాహకులు పున్నమిరాజు మురళీకృష్ణ పలువురి ప్రశంసలందుకుంటున్నారు.

## వైద్యుల నిర్లక్ష్యం వల్లే తల్లి మృతి

**ప్రజాశక్తి - సత్యవేడు**

అర్హత లేని వైద్యుల నిర్లక్ష్యం వల్లే ప్రసవ సమయంలో తల్లి మృతిచెందిందని, జిల్లా అధికారులు విచారించి, బాధిత కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని శ్రీసిటి డిఎస్‌పికి సిపిఎం నాయకులు వినతిపత్రం సమర్పించారు. బాధ్యులైన ప్రైవేట్ వైద్య ఆస్పత్రి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రీసిటి డిఎస్‌పి పైడేశ్వరరావుకు, సత్యవేడు తహశీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్ రవిచంద్రకు వినతిపత్రం అందజేశారు. సత్యవేడు మండలం మల్లావారిపాలెంకు చెందిన రాంప్రసాద్ భార్య భవాని ప్రసవ నిమిత్తం సూళ్లూరుపేట శిశురక్ష ఆస్పత్రికి వెళ్లింది. ఆబిడ్డకు జన్మనిచ్చింది. ఓవర్ బ్లీడింగ్‌తో తల్లి మృతిచెందిందని బాధితులు తెలిపారు. ఆ ఆస్పత్రిలో ఓ డాక్టర్‌కు చిన్నపిల్లలను, గర్భిణులకు పరీక్షించే అర్హత లేకపోయినా అన్ని రకాల పరీక్షలు, చికిత్సలు చేస్తున్నారన్నారు. ప్రైవేట్ వైద్యుల నిర్లక్ష్యం వల్లనే భవాన్ని మృతిచెందిందన్నారు.

## శ్రీవారి సేవలో త్రివిక్రమ్ శ్రీనివాస్

**ప్రజాశక్తి -తిరుమల**

తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం శ్రీవారి మెట్టు కాలినడక మార్గంలో తిరుమల వచ్చిన ఆయన, మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది త్రివిక్రమ్ కుటుంబానికి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల పలువురు త్రివిక్రమ్‌తో ఫోటోలు సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు.

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకుని, తెలుగుజాతి ఔనత్యాన్ని, కీర్తిని కాపాడుకోవాలని తెలంగాణా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.